క్లుప్తంగా

అమలాపురం ఎంపీడీఓగా లక్ష్మారెడ్డి



అమలాపురం రూరల్: అమలాపురం ఎంపీడీఓగా ఎ.లక్ష్మారెడ్డి నియమితులయ్యారు. ఎన్నికల బదిలీల్లో భాగంగా ఐ.పోలవరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏఓగా పని చేస్తున్న లక్ష్మారెడ్డిని ఇక్కడకు బదిలీ చేస్తూ జెడ్పీ సీఈఓ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం అమలాపురం ఎంపీడీఓగా పనిచేస్తున్న జొన్నాడ వెంకటేశ్వరరావును ఉమ్మడి తూర్పుగోదావరి జెడ్పీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఉత్తర్వులు ఇచ్చారు. ఎంపీడీఓ లక్ష్మారెడ్డి శుక్రవారం బాధ్యతలు చేపట్టనున్నారు.

చెత్త సేకరణ వాహనాల ప్రారంభం



వాహనాలను ప్రారంభిస్తున్న ప్రవీణ్‌కుమార్

ముమ్మిడివరం: క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ సమకూర్చిన చెత్త సేకరణ వాహనాలను గురువారం నగర పంచాయతీ చైర్మన్ కమిడి ప్రవీణ్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. నగర పంచాయతీ పరిధిలో ఏడు వార్డు సచివాలయాలకు గాను ఏడు బ్యాటరీ వాహనాలను సమకూర్చారు. వీటి ద్వారా ఇంటింటికీ తిరిగి తడి–పొడి చెత్తను సేకరిస్తారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దివి మహాలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ జె.సత్యనారాయణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఎమ్మెల్సీ పరామర్శ



వెంకయ్యమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ ఇజ్రాయిల్

అమలాపురం రూరల్: ఏ.వేమవరం గ్రామానికి చెందిన రాయి వెంకయ్యమ్మ మృతికి ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ సంతాపం తెలిపారు. ఆమె కుమారుడు సబ్ రిజిస్ట్రార్ రాయి రాంబాబు కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ గురువారం పరామర్శించారు. వెంకయ్యమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. సంతాపం తెలిపిన వారిలో విశ్రాంత అగ్రికల్చర్ జేడీ పెట్ల సూర్యనారాయణరాజు, బడుగు శ్రీనివాసరావు, జొన్నాడ అజయ్‌కుమార్, నవరపు కన్నబాబు, కొల్లి శ్రీనివాసరావు ఉన్నారు.

ఘనంగా కామాక్షీదేవి అవతరణ దినోత్సవం



అమ్మవారి అవతరణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్న పండితులు

అమలాపురం టౌన్: కామాక్షీ పీఠం మహా సంస్థానంలో కామాక్షీదేవి అవతరణ దినోత్సవం గురువారం ఘనంగా జరిగింది. పీఠాధిపతి కామేశ మహర్షి పర్యవేక్షణలో పూజాదికాలు శాస్త్రోక్తంగా సాగాయి. పీఠం ఉత్తరాధికారి విఘనస రాఘీ ప్రేమ్ సమక్షంలో పీఠం బ్రహ్మశ్రీ గోవిందవర్జుల నాగ భాస్కరశర్మ యాజ్ఞీకంలో తొలుత చండీ యాగం జరిగింది. గొట్టుముక్కల సత్యనారాయణరాజు, కృష్ణవేణి దంపతులు కర్తలుగా వ్యవహరించారు. ఈ సుదినాన అమ్మవారి కల్యాణార్థం కూడా వైభవంగా జరిగింది. పీఠాధిపతి కామేశ మహర్షి అనుగ్రహ భాషణ చేశారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ



గొల్లవిల్లిలో విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేస్తున్న సభ్యులు

ఉప్పలగుప్తం: గొల్లవిల్లి, భీమనపల్లి సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లోని పదో తరగతి విద్యార్థులకు మండలానికి చెందిన ఏపీ ఎస్సీ ఉద్యోగుల సంఘ సభ్యులు పరీక్ష సామగ్రిని గురువారం అందజేశారు. వారు మాట్లాడుతూ పరీక్షలకు బాగా చదివి, ఉన్నత మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. చల్లపల్లి దంగేటి నాగభూషణం జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఆర్‌ఐ మంచెంశెట్టి వెంకటరమణ, వంకాయల పార్వతి సమకూర్చిన పరీక్ష సామగ్రిని హెచ్‌ఎం గరిమెళ్ల స్వామిప్రసాద్ 63 మంది విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు బీబీఆర్ ప్రసాద్, జి.రవికుమార్, ఎస్.గంగాధర్, యూ.అంజలరావు తదితరులు పాల్గొన్నారు.

కష్టంలో మన నేస్తంలా..

- అగ్రవర్ణ పేద మహిళలకు ఆర్థిక దన్ను
- మూడు విడతల్లో జగనన్న ఈబీసీ నేస్తం పంపిణీ
- నియోజకవర్గంలో 3,599 మందికి రూ.5.41 కోట్ల సాయం



ముమ్మిడివరం: సమాజంలో ఆర్థిక అసమానతలు ఎదుర్కొంటున్న అగ్రవర్ణ పేదలను ఆదుకునేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈబీసీ నేస్తం పథకాన్ని ప్రవేశపెట్టారు. ఈ పథకం ద్వారా బ్రాహ్మణ, వెలమ, క్షత్రియ, కమ్మ, రెడ్డి ఇతర అగ్రవర్ణ పేద మహిళలకు ఏటా రూ.15 వేల చొప్పున మూడేళ్లలో రూ.45 వేల ఆర్థిక సాయం అందించారు. 45 నుంచి 60 ఏళ్ల లోపు మహిళలకు ఈ పథకం వర్తిస్తుంది. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు ఇస్తున్న వైఎస్సార్ చేయూత, కాపు నేస్తం పథకాల మాదిరిగానే ఈబీసీ నేస్తం ద్వారా అగ్రవర్ణ పేద మహిళలకు అందించారు. ఈ పథకం ద్వారా ముమ్మిడివరం నియోజకవర్గంలో మూడు విడతలుగా 3,599 మంది లబ్ధిదారులకు రూ.5.41 కోట్ల ఆర్థిక సాయం అందింది. ఈ పథకం ద్వారా అగ్రవర్ణ పేద మహిళలకు ఆర్థిక భరోసా లభించడంతో ఆయా వర్గాల మహిళలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.

విడతలు	లబ్ధిదారులు	నిధులు(రూ.కోట్లలో)
తొలి దఫా	1,130	1.70
రెండో దఫా	1,130	1.70
మూడో దఫా	1,339	2.01
మొత్తం	3,599	5.41

ఊరట ఇచ్చింది



సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈబీసీ నేస్తం పథకం ద్వారా మాలాంటి అగ్రవర్ణ పేద మహిళలకు అందిస్తున్న ఆర్థిక సాయం ఎంతో సాయపడుతోంది. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న మాలాంటి వారికి ఏడాదికి రూ.15 వేల చొప్పున అందించడం ఎంతో ఊరట నిస్తోంది.
– గోకవరపు సత్యవేణి, మురమళ్ల

చాలా ఆనందంగా ఉంది



ఓబీసీల్లో ఆర్థికంగా వెనుకబడి జీవనోపాధికి ఇబ్బంది పడుతున్న వారు ఎంతో మంది ఉన్నారు. ఇంత వరకూ ఏ రాజకీయ పార్టీ ఓబీసీలను పట్టించుకోలేదు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే ఓబీసీలకు న్యాయం చేస్తున్నారు. మూడు విడతల్లో రూ.45 వేలు అందించడం చాలా ఆనందంగా ఉంది.
– పసుమర్తి నాగజ్యోతి, ముమ్మిడివరం

ప్రశ్నించడం వినియోగదారుల హక్కు

ఎమ్మెల్సీ సూర్యనారాయణరావు



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ సూర్యనారాయణ రావు, కోకో ఫెడ్ ప్రతినిధులు

అమలాపురం టౌన్: వినియోగదారుల హక్కులపై ప్రజలు చైతన్యవంతులు కావాలని ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావు పిలుపునిచ్చారు. వస్తువుల తూకాల్లో తేడాలు, ఆహార పదార్థాల్లో కల్తీలు వంటి మోసాలను ప్రశ్నించే స్థాయిలో ఉండాలని చెప్పారు. కోనసీమ కన్స్యూమర్స్ ఫెడరేషన్ (కోకోఫెడ్) ఆధ్వర్యంలో స్థానిక కాలేజీ రోడ్డులోని జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యాలయంలో గురువారం జరిగిన అంతర్జాతీయ వినియోగదారుల దినోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సదస్సుకు కోకో ఫెడ్ చైర్మన్ అరిగెల బలరామమూర్తి అధ్యక్షత వహించారు. వినియోగదారుల రక్షణ చట్టంపై పలువురు వక్తలు అవగాహన కల్పించారు. అనేక ఉద్యమాల ఫలితంగా అధికారికంగా వినియోగదారుల రక్షణ చట్టం అమల్లోకి వచ్చిందని బలరామమూర్తి తెలిపారు. వినియోగదారుల జాతీయ కమిషన్, రాష్ట్ర కమిషన్, జిల్లా స్థాయి కమిషన్లు వినియోగదారుల రక్షణకు అందుబాటులోకి వచ్చాయని పేర్కొన్నారు. మరో అతిథి ఏపీ లీగల్ మెట్రాలజీ అమలాపురం డివిజన్ అసిస్టెంట్ కంట్రోలర్ కె.రాజేష్ మాట్లాడుతూ వినియోగదారులకు జరిగే మోసాలు, అన్యాయాలపై స్పందించేందుకు టోల్ ఫ్రీ నంబర్ 1967కు కాల్ చేయాలని కోరారు. జేవీవీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఈఆర్ సుబ్రహ్మణ్యం, పట్టణ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కల్వకొలను తాతాజీ మాట్లాడుతూ నేటి డిజిటల్ ప్రపంచంలో కృత్రిమ మేథ ఓ విప్లవాన్ని సృష్టిస్తోందన్నారు. మార్కెట్లోకి వస్తు విక్రయం, వినియోగం వంటి విషయాల్లో సాంకేతికతను స్వాగతించేలా ఉన్నా, దాని ఒరవడిలో పడి వినియోగదారులు అనేక మోసాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం వినియోగదారుల హక్కులపై ముద్రించిన పోస్టర్లను ఎమ్మెల్సీతో పాటు, కోకో ఫెడ్, జేవీవీ ప్రతినిధులు ఆవిష్కరించారు. వినియోగదారుల సంఘాల ప్రతినిధులు ఉప్పుగంటి భాస్కరరావు, మాకిరెడ్డి పూర్ణిమ, బీవీవీ సత్యనారాయణ, కంకిపాటి వీరబాబు, ఎం.ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్ల సేవలు అభినందనీయం



కామనగరువులో వలంటీర్లను సత్కరిస్తున్న అరుణకుమారి



వలంటీర్లను సత్కరించిన ప్రజాప్రతినిధులు

అమలాపురం రూరల్: ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేయడంలో వలంటీర్ల సేవలు అభినందనీయమని మండల సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షురాలు నక్కా అరుణకుమారి అన్నారు. కామనగరువు పంచాయతీలో వలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వలంటీర్ల సేవలను గుర్తించి, ప్రభుత్వం ఒక్కొక్క వలంటీర్‌కు రూ.15 వేలు ఇవ్వడంతో పాటు, సత్కరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అడబాల రాజేశ్వరరావు, ఉప సర్పంచ్ రాజులపూడి భాస్కర రావు, ఎంపీటీసీలు మెండు గంగాభవాని, గత్తుల అనిత, ఆదినారాయణ, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, పంచాయతీ అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వలంటీర్లకు సత్కారం

అల్లవరం: కొమరగిరిపట్నం–1, 2, 3 సచివాలయాల పరిధిలోని 61 మంది వలంటీర్లకు సర్పంచ్ రాకాపు విజయలక్ష్మి ఆధ్వర్యంలో గురువారం సత్కరించారు. వలంటీర్లకు వందనం కార్యక్రమంలో భాగంగా వారిని శాలువాలతో సత్కరించి, ప్రశంసాపత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు మామిడిశెట్టి సత్యనారాయణ, పెచ్చెట్టి వెంకటేశ్వరరావు, ఉప సర్పంచ్ గుర్రం వెంకటరెడ్డి నాయుడు, జాన్‌తాతారావు, కార్యదర్శి ఎస్‌వీవీ సత్యనారాయణ, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

శరవేగంగా మౌలిక వసతుల కల్పన



నడిపూడిలో సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ఎంపీపీ

అమలాపురం రూరల్: నడిపూడి గ్రామం బొక్కావారిపాలెంలో సుమారు రూ.25 లక్షలతో ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో నిర్మించిన సీసీ రోడ్డును ఎంపీపీ కుడిపూడి భాగ్యలక్ష్మి గురువారం ప్రారంభించారు. అనంతరం తడి–పొడి చెత్తను వేరు చేసే డస్ట్‌బిన్లను పంపిణీ చేశారు. సర్పంచ్ చెల్లుబోయిన నాని అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ అభివృద్ధి పథకాలు, గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. సంక్షేమ పథకాలను అందిస్తున్న వైఎస్సార్ సీపీని ఎన్నికల్లో మళ్లీ గెలిపించాలన్నారు. ఏఎంసీ చైర్మన్ దంగేటి డోలామణి, మండల అధ్యక్షుడు బొంతు గోవిందశెట్టి, కార్యదర్శి బి.అనంతలక్ష్మి, పార్టీ నాయకులు రంకిరెడ్డి రామలింగేశ్వరరావు, పరంశెట్టి శ్రీను, మాజీ ఎంపీటీసీ జంగా రామారావు, వార్డు సభ్యులు గుబ్బల నాగేశ్వరరావు, రాయుడు బాల, కుడిపూడి నరేష్, బొక్కా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కిడ్నీల ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలి

అమలాపురం టౌన్: అన్ని వేళలా కిడ్నీల ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలని కిడ్నీ వ్యాధుల వైద్య నిపుణుడు డాక్టర్ అంజినాయక్ అన్నారు. వాకర్స్ హెల్త్ క్లబ్ ఆధర్యంలో స్థానిక డాక్టర్ మెట్ల సత్యనారాయణరావు ఆరోగ్య ఉద్యాన వనంలో జరిగిన ప్రపంచ కిడ్నీ దినోత్సవ ఆరోగ్య సదస్సులో ఆయన ప్రసంగించారు. క్లబ్ అధ్యక్షుడు బోణం సత్యవరప్రసాద్ అధ్యక్షత వహించారు. కిడ్నీలను ఎలా కాపాడుకోవాలనే అంశంపై డాక్టర్ విష్ణుమూర్తి, డాక్టర్ రాఘవేంద్ర రావు వైద్య సలహాలు ఇచ్చారు. మోతాదుకు మించిన ఔషధాలు వాడవద్దని సూచించారు. వైద్యుల సిఫార్సుతోనే కిడ్నీల రోగులు మందులు వాడాలని స్పష్టం చేశారు. కౌన్సిలర్ ఆశెట్టి నాగదుర్గ, క్లబ్ ప్రతినిధులు వలవల వెంకటరెడ్డి నాయుడు, పచ్చిగోళ్ల రాజా, యర్రమిల్లి సత్యనారాయణమూర్తి, ప్రొఫెసర్ గోకరకొండ నాగేంద్ర, కుడుపూడి త్రినాథ్, చింతలపూడి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

అసిస్టెంట్ పోస్టులకు నోటిఫికేషన్

యానాం: పుదుచ్చేరి, యానాం, కారైకల్, మాహే రీజియన్లలో వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న 256 అసిస్టెంట్ (గ్రూప్–బి నాన్ గెజిటెడ్) పోస్టుల భర్తీకి గురువారం డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ అడ్మినిస్ట్రేటివ్ రిఫామ్స్ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. అర్హులైన అభ్యర్థులు.. రిక్రూట్‌మెంట్.పివై.జిఒవి.ఇన్ వెబ్‌సైట్ ద్వారా ఈ నెల 25 నుంచి దరఖాస్తు చేసుకోవాలి. ఆఖరు తేదీ ఏప్రిల్ 24గా నిర్ణయించినట్టు కార్యదర్శి జయశంకర్ తెలిపారు.

నేటి నుంచి మూలవాసుల మాసోత్సవాలు

తాళ్లరేవు: విశ్వజన కళా మండలి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 15 నుంచి వచ్చే నెల 14వ తేదీ వరకూ నిర్వహించే మూలవాసుల మాసోత్సవాలను విజయవంతం చేయాలని కళా మండలి రాష్ట్ర అధ్యక్షుడు వడ్డి ఏడుకొండలు గురువారం ఒక ప్రకటనలో కోరారు. కాన్షీరామ్ జయంతి నుంచి డా.బీఆర్ అంబేడ్కర్ జయంతి వరకూ నెల రోజుల పాటు మూలవాసులైన బుద్ధుడు, బసవేశ్వరుడు, పూలే, నారాయణ గురు, అంబేడ్కర్, జగ్జీవన్‌రామ్, కాన్షీరామ్, సావిత్రీబాయి పూలే, కాళోజీ, కొమరంభీమ్ తదితరులను స్మరించుకుంటూ, వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తారని వివరించారు.

మంత్రిగా తిరుమురుగన్ ప్రమాణం



తిరుమురుగన్‌ను అభినందిస్తున్న సీఎం రంగసామి

యానాం: పుదుచ్చేరి కేబినెట్ మంత్రిగా కారైకల్ నార్త్ నియోజకవర్గ ఎమ్మెల్యే తిరుమురుగన్ గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్‌నివాస్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయనతో ఎల్జీ తమిళిసై సౌందరరాజన్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో సీఎం రంగసామి, స్పీకర్ ఆర్ సెల్వం, మంత్రివర్గ సహచరులు హాజరై మంత్రి తిరుమురుగన్‌ను అభినందించారు.

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

యానాం: సమాజంలో సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో అందరూ అప్రమత్తంగా ఉండాలని బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర శాఖ మేనేజర్ వీవీఎస్ రామ్‌మోహన్‌రావు అన్నారు. గురువారం స్థానిక ఎస్ఆర్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్–1, 2 ప్రత్యేక సేవా శిబిరంలో ఆయన మాట్లాడారు. సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా, సురక్షితంగా ఉండాలన్నారు. అనంతరం రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై ఎస్సై శేరు నూకరాజు వలంటీర్లకు అవగాహన కల్పించారు. అనంతరం దంత పరీక్షలు నిర్వహించారు.

ప్రొఫెసర్ ఉమామహేశ్వరరావు మృతి



అమలాపురం రూరల్: అమలాపురం కిమ్స్ హాస్పిటల్ జనరల్ సర్జరీ విభాగాధిపతి ప్రొఫెసర్ టి.ఉమామహేశ్వర రావు(60) అనారోగ్యంతో బాధపడుతూ గురువారం కాకినాడలో మరణించారు. కిమ్స్ డీన్ ఆనంద్ ఆచార్య ఆధ్వర్యంలో కిమ్స్ మెడికల్ కాలేజీలో సంతాప సభ నిర్వహించారు. ఐదు దశాబ్దాలుగా వైద్య రంగానికి ఎంతో సేవలందించారని పలువురు కొనియాడారు. ఆయన ఆత్మకు శాంతికలగాలని కిమ్స్ చైర్మన్ కేవీవీ సత్యనారాయణరాజు, ఎండీ రవికిరణ్ వర్మ తెలిపారు. మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.సుబ్బారావు, వైస్ ప్రెసిడెంట్ మోహనరాజు, వైద్య ఉపాధ్యాయులు, విభాగాధిపతులు, సిబ్బంది పాల్గొని సంతాపం ప్రకటించారు.

జాతీయ పోటీల్లో యానాం జట్టుకు తృతీయ స్థానం



కాంస్య పతకాలు సాధించిన క్రీడాకారులు

యానాం: బీహార్‌లోని పాట్నాలో ఇటీవల జరిగిన 68వ జాతీయ జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ బాలుర విభాగంలో పుదుచ్చేరికి ప్రాతినిధ్యం వహించిన యానాం క్లబ్ జట్టు తృతీయ స్థానాన్ని కైవసం చేసుకుందని క్లబ్ కార్యదర్శి కాపగంటి అనురాగ ఆదర్శ శేషసుమన్, కోచ్ బొట్టా శ్రీనివాస్ గురువారం తెలిపారు. జట్టులో ఉన్న ఎడ్ల రవికుమార్, రాజువేలు, కదిరేష్‌ను భారత జాతీయ బాల్ బ్యాడ్మింటన్ ఫెడరేషన్ సభ్యులు, కార్యదర్శి వై రాజారావు, అధ్యక్షుడు నోవల్ కిషోర్‌యాదవ్ కాంస్య పతకాలతో సత్కరించారన్నారు.

ఎన్నికలకు మేము సిద్ధం

వైఎస్సార్ సీపీ బూత్ కమిటీల ప్రతినిధులు



బ్రోచర్లను చూపిస్తున్న పార్టీ నాయకులు, బూత్ కమిటీల ప్రతినిధులు

అమలాపురం టౌన్: రానున్న ఎన్నికలకు మేము సిద్ధమని అమలాపురం పట్టణంలోని వైఎస్సార్ సీపీ నాయకులు, బూత్ కమిటీల ప్రతినిధులు స్పష్టం చేశారు. స్థానిక వంటెద్దు వారివీధిలో పార్టీ బూత్ కమిటీల నియామకాలు, గడప గడపకూ మన ప్రభుత్వం, సంక్షేమ కార్యక్రమాలపై పార్టీ నాయకులు గురువారం సమీక్షించారు. ఈ సందర్భంగా బూత్ కమిటీలకు కొత్తగా నియమించిన కమిటీ సభ్యులు మేము సైతం ఎన్నికలకు సిద్ధమంటూ పేర్కొన్నారు. అలాగే గడప గడపకూ మన ప్రభుత్వం ద్వారా చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి అంశాలపై చర్చించారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు సంసాని బులినాని అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జగనన్న సచివాలయాల గృహ సారథుల పట్టణ కన్వీనర్ ఈతకోట శ్రావణ్‌కుమార్, పార్టీ నాయకుడు వంటెద్దు వెంకన్నాయుడు, కళా వెంకట్రావు వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు తోట శ్రీను, నాయకులు యల్లమిల్లి రాజమోహన్, మామిడిపల్లి రాము, గుండాబత్తుల శ్రీను, యర్రంశెట్ల ప్రసాద్ తదితరులు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బూత్ కమిటీల ప్రతినిధులకు పార్టీ అధిష్టానం పంపిన సిద్ధం బ్రోచర్లను పంపిణీ చేశారు.

గ్రామీణ రోడ్లన్నీ అభివృద్ధి చేశాం

మంత్రి పినిపే విశ్వరూప్



బోడసకుర్రుపాలెం రోడ్డు నిర్మాణ శిలాఫలకాన్ని ఆవిష్కరించిన మంత్రి విశ్వరూప్

అల్లవరం: గ్రామీణ ప్రాంతాల్లోని అన్ని రోడ్లనూ అభివృద్ధి చేశామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ తెలిపారు. బోడసకుర్రు జాతీయ రహదారి నుంచి పోస్టాఫీస్ వరకు నిర్మించనున్న బీటీ రోడ్డుకు గురువారం ఆయన శంకుస్థాపన చేశారు. సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. నాబార్డు నిధులు రూ.88 లక్షలతో బీటీ రోడ్డు నిర్మించనున్నారని, ఎన్నికల నాటికి రోడ్డు వినియోగంలోకి వస్తుందని మంత్రి చెప్పారు. బోడసకుర్రుపాలెం రోడ్డును గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేశాయని ఆరోపించారు. తాము ప్రత్యేక శ్రద్ధ చూపి, రోడ్డు నిర్మిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఇళ్ల శేషగిరిరావు, జెడ్పీటీసీ కొనుకు గౌతమి, ఎంపీటీసీలు దొమ్మేటి శ్రీశాంతిభవాని, బస్వాని పద్మ, మాకే కృష్ణమూర్తి, పి.రాజేశ్వరి, బీసీ సెల్ అధ్యక్షుడు యల్లమిల్లి బోసు, మాజీ సర్పంచ్‌లు దొమ్మేటి శ్యాంప్రకాష్, సాపే ధర్మరాజు, వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు మట్టపర్తి షణ్ముఖరావు, చెల్లుబోయిన శివస్వామి, అడపా శ్రీను, గుత్తుల రాజు, డీఈ అన్యం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే పేదవర్గాల అభివృద్ధి సాధ్యం



తాళ్లరేవు రత్నవారిపేటలో మహిళకు కరపత్రం అందజేస్తున్న జెడ్పీటీసీ

తాళ్లరేవు: పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వల్లే సాధ్యమవుతుందని జెడ్పీటీసీ దొమ్మేటి సామ్యూల్ సాగర్ అన్నారు. గురువారం తాళ్లరేవు పంచాయతీ సచివాలయం–2 పరిధిలోని రత్నవారిపేట, గొల్లలపేట గ్రామాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం జరిగింది. పార్టీ గ్రామ కమిటీ కన్వీనర్ ఆకుల వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ రత్న ముత్యాలు, స్థానిక నాయకులతో కలిసి ఆయన ఇంటింటికీ వెళ్లి, ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని వివరించి, కరపత్రాలు అందించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు యధావిధిగా కొనసాగాలంటే వైఎస్సార్ సీపీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు టేకుమూడి రాంబాబు, రత్న రాజు, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బొంతు వీరమోహన్, మండల సేవాదళ్ అధ్యక్షుడు భూసారపు పద్మారావు, సచివాలయ కార్యదర్శి టి.వేణుగోపాల్, వీఆర్ఓ ఎస్.వీరబాబు, నాయకులు రెడ్డి రెడ్డిబాబు, నందికోళ్ల శ్రీమన్నారాయణ, గాడి సత్తిరాజు, పినపోతు హరికృష్ణ, పితాని కొండయ్య, పిల్లి మణికంఠ, గీసాల ప్రసాద్, వలంటీర్లు పాల్గొన్నారు.

కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలి



వానపల్లిపాలెంలో పార్టీ కిట్లను అందిస్తున్న బద్రి బాబ్జి

ఉప్పలగుప్తం: ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో వైఎస్సార్ సీపీ కార్యకర్తలంతా సమన్వయంతో పనిచేయాలని పార్టీ మండల అధ్యక్షుడు బద్రి బాబ్జి అన్నారు. ఎస్.కొత్తపల్లి, మునిపల్లి, నంగవరం, ఉప్పలగుప్తం, వానపల్లిపాలెం, గోపవరం, చినగాడవిల్లి సరిపల్లి గ్రామాల్లో గురువారం పార్టీ నాయకులు, సచివాలయ, బూత్ కన్వీనర్లు, గృహ సారథులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అందించి, ప్రతి కుటుంబాన్ని ఆదుకున్నారన్నారు. ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించి, మరలా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయ్యేందుకు కృషి చేయాలని నిర్దేశించారు. అనంతరం బూత్ కన్వీనర్లకు కిట్లను అందించారు. కార్యక్రమంలో మండల జేసీఎస్ కన్వీనర్ కోటుం లోవరాజు, సర్పంచ్‌లు జిన్నూరి వెంకటేశ్వరరావు, కుంచే బుల్లియ్య, యర్రంశెట్టి రామచంద్రరావు, కడిమి చిన్నవరాజు, వైస్ ఎంపీపీ సాదే శ్రీనివాసరావు, యువజన విభాగం మండల అధ్యక్షుడు ఓగూరి విజయ్‌కుమార్, ఎస్ఎస్ కుమార్, కుంచే చిన్నీ, బొడ్డు బుజ్జి, డీఎస్ఎన్ రాజు, ఆడబాల మాధవ, చేట్ల విద్యాసాగర్, మెట్ల శ్రీనివాసరావు, కుంచే అర్జున్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల ఆశయాలు అలవర్చుకోవాలి

ఎమ్మెల్యే పొన్నాడ, ఎమ్మెల్సీ ఇజ్రాయిల్



విగ్రహాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పొన్నాడ, ఎమ్మెల్సీ ఇజ్రాయిల్

ఐ.పోలవరం: బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేసిన మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్, రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేడ్కర్ ఆశయాలను ప్రతిఒక్కరూ అలవర్చుకోవాలని ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్‌కుమార్, ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ అన్నారు. స్థానిక జేబీపేటలో ఎస్సీ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాబు జగ్జీవన్‌రామ్, బీఆర్ అంబేడ్కర్ విగ్రహాలను గురువారం వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళిత, పీడిత, దీనజనుల కోసం ఎన్నో సంస్కరణలు, తీసుకువచ్చి, సమసమాజ స్థాపనలో వారు ఎనలేని సేవలు చేశారని కొనియాడారు. విగ్రహాల ఏర్పాటుకు కృషి చేసిన దాతలను, నాయకులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పిన్నమరాజు వెంకట పతిరాజు, జెడ్పీటీసీ ముదునూరి సతీష్‌రాజు, సర్పంచ్ దంతులూరి రాఘవరాజు, బడుగు శ్రీనివాస్, ఇళ్ల సూరిబాబు, దంగుడుబియ్యం వెంకట్రామయ్య, జొన్నాడ అజయ్, గంగుల నాని, నవరపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

గీతాంజలికి కొవ్వొత్తులతో శ్రద్ధాంజలి



ముమ్మిడివరంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న మహిళలు

ముమ్మిడివరం: తెనాలికి చెందిన గీతాంజలి మృతికి కారణమైన దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ డా.బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా వైఎస్సార్ సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు కాశి మునికుమారి ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. గీతాంజలికి శ్రద్ధాంజలి ఘటిస్తూ చేపట్టిన ఈ ర్యాలీ.. స్థానిక పార్టీ కార్యాలయం నుంచి హైస్కూల్ సెంటర్ వరకూ కొనసాగింది. గీతాంజలి మృతికి కారణమైన టీడీపీ–జనసేన పార్టీల సోషల్ మీడియా బాధ్యులను తక్షణమే అరెస్టు చేసి, శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధ్యులకు సద్బుద్ధి ప్రసాదించాలని కోరుతూ లంక తల్లమ్మ గుడి వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఐ.పోలవరం ఎంపీపీ మిరియాజ్యోతి, మాజీ ఏఎంసీ చైర్మన్ పెయ్యల భూలక్ష్మి, టి.శాంతిసుధ, ఉందుర్తి ఈశ్వరీబాయి, చెల్లి భాగ్యలక్ష్మి, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

పైపులైన్ పనులకు శంకుస్థాపన

తాళ్లరేవు: పంచాయతీలోని రత్నవారిపేట గ్రామంలో ఇంటింటికీ కుళాయి పథకంలో భాగంగా పైపులైన్ నిర్మాణానికి జెడ్పీటీసీ దొమ్మేటి సామ్యూల్ సాగర్ గురువారం శంకుస్థాపన చేశారు. జల్‌జీవన్ మిషన్ నిధులు రూ.18 లక్షలతో ఈ పైపులైన్ నిర్మించనున్నట్టు సర్పంచ్ రెడ్డి అరుణ సుహాసినీదేవి తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రత్న ముత్యాలరావు, గ్రామ కమిటీ కన్వీనర్ ఆకుల వెంకటేశ్వర్లు, నాయకులు రత్న రాజు, విత్తనాల రామకృష్ణ, కొల్లు శ్రీనివాస్, కొల్లు బాబు తదితరులు పాల్గొన్నారు.